

సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపీ కవిత, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



కళాకారుల పాటకు నృత్యం చేస్తున్న ఎంపీ కవిత, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న చిన్ని

## గోదారి తీరం..

### పినపాక, భద్రాచలం ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్

### ఉవ్వెత్తున కదలివచ్చిన జన ప్రవాహం

### నినాదాలతో దద్దరిల్లిన సభా ప్రాంగణం

# గులాబీమయం



వేదికపై నృత్యం చేస్తున్న ఎంపీలు, రేగా

గోదావరి నీటితో పరవళ్లు తొక్కినట్లుగా బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు ప్రజా ఆశీర్వాద సభ వైపు పరుగులు తీశారు. ఉవ్వెత్తున తరలివచ్చిన జన ప్రవాహంతో సభా ప్రాంగణం నిండిపోయింది. యువత కేరింతలు.. నినాదాలు, బీఆర్‌ఎస్ శ్రేణుల కోలాహలంతో ప్రాంగణాలు దద్దరిల్లిపోయాయి. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం, భద్రాచలం నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రజలు ఆద్యంతం ఆసక్తిగా ఆలకించారు. ఈలలు, హర్షధ్వానాలతో మద్దతు తెలుపుతూ హోరెత్తించారు. సభ సక్సెస్ కావడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నయా జోష్ నింపింది. పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థిగా రేగా కాంతారావు, భద్రాచలం బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. - నమస్తే నెట్‌వర్క్







సభలో విక్టరీ గుర్తు చూపుతున్న మహిళలు



సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న మహిళలు





చిన్నారితో సభకు వచ్చిన మహిళ



సభలో మహిళల ఆనందోత్సాహాలు

## సీఎం కేసీఆర్ బహిరంగ సభ సైడ్‌లైట్స్

- మధ్యాహ్నం 3:20 గంటలకు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ప్రాంగణానికి ప్రగతిరథంలో చేరుకున్నారు.
- 3:25 గంటలకు సభా ప్రాంగణంలో ప్రజలకు, బీఆర్‌ఎస్ శ్రేణులకు అభివాదం చేశారు.
- 3:27 గంటలకు సభా అధ్యక్షుడిగా ఉన్న ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా తన ప్రసంగాన్ని ప్రారంభించారు.
- 3:33 గంటలకు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.
- 'ఎవరో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి అంట. తెలంగాణకు వచ్చి తప్పులు మాట్లాడు తున్నారు. ఇక్కడ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.600 పింఛన్ ఇస్తోందని చెబుతున్నారు. మనం రూ.2 వేల పింఛన్ ఇస్తున్నామని ఆ సన్నాసికి తెలియదు. అలాగే, కరెంటు కూడా ఐదు గంటలే ఇస్తున్నామని చెబుతున్నాడు. కానీ.. 24 గంటలూ కరెంటు ఇచ్చే సంగతి ఆయనకు తెలవదా? అంటూ చమత్కరించారు.
- 'ఇక్కడ భట్టి విక్రమార్కకు.. అక్కడ రాహుల్‌గాంధీకి ఎద్దు ఎరుకనా..? ఎగుసం ఎరుకనా..?' అంటూ చలోక్తులు విసిరారు.
- 'తెలంగాణ రైతులకు కేసీఆర్ 24 గంటలూ వేస్ట్‌గా కరెంటు ఇస్తుండని పీసీసీ అధ్యక్షుడు చెప్పిండు. వ్యవసాయానికి 3 గంటలు కరెం టే చాలంటుండు.' అంటూ విమర్శించారు.
- '75 ఏళ్లుగా దళితుల బతుకులు దుర్భరంగా ఉన్నాయి. పదేళ్లలో తెలంగాణలోని దళితుల కుటుంబాల్లో దళితబంధుతో వెలుగులు నిండాయి. మరి ఆనాటి నుంచే మంచి కార్యక్రమాలు చేస్తే దళితుల బతుకులు బాగుండేవి కదా?' అని సీఎం కేసీఆర్ అనడంతో వేదికపై ఉన్న ప్రజాప్రతినిధులతోపాటు సభకు హాజరైన ప్రజలు కూడా చప్పట్లతో ప్రతిస్పందించారు.
- 'నాకంటే లావుగా ఎత్తుగా ఉన్న ముఖ్యమంత్రులెందరో దేశాన్ని పాలించారు. కాకపోతే ఎవరికీ రాని ఆలోచన నాకు వచ్చింది. అందుకే రాష్ట్ర సంపదను పెంచా.' అనడంతో అందరూ ఒక్కసారిగా హర్షధ్వానాలు చేశారు.
- సాయంత్రం 4:04 గంటలకు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించి స్టేజీ దిగారు.
- సీఎం కేసీఆర్ ప్రసంగం అరగంటపాటు కొనసాగింది. అనంతరం నర్సంపేటకు సభకు వెళ్లారు.



పినపాక, భద్రాచలం ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు



సీఎం ప్రసంగాన్ని వీడియో తీస్తున్న యువకులు



వాహనంపైనే కూర్చొని ప్రసంగం వింటూ..

